"నాకిట్లా చాటు మాటుగా కలుసుకోటం తృప్తి కలిగించటం లేదు శంకరం."

"ఊ... అయితే"

డాబామీద మసక వెన్నెలలో గాఢ పరిష్వంగంలో ఒకరి కొకరు బందీలై వున్నాం నేనూ, శకుంతలా.


అరుదుగా దొరికే అవకాశాన్ని మాటలతో వ్యర్థపుచ్చాలని లేదు నాకు. అందుకనే ఆ ప్రశ్నకు సమాధానం ఆశించలేదు. ఆమెను చెప్పనివ్వలేదు.

నడిగేది మనిద్దరం ఎప్పుడూ కలిసివుండేలా.."

"నీకుంటూ ఓ సంసారం వుంది... భర్త..."

"నీకూ వుందిగా, భార్యా...బాదరబందీ"

"శకుంతలా! నేను నా కష్టాలు, బాధ్యతలు యివన్నీ మరిచిపోయి హాయిగా గడిపే అమూల్యమయిన ఆ కొన్ని క్షణాల్ని అలా మధురంగానే వుండనీయి" అన్నాడుతను.




శకుంతల చుట్టూ నా చేతులని మరింత గట్టిగా బిగించి నాలోకి లీనంచేసుకోటానికి ప్రయత్నిస్తున్నాను ఆ మసక వెన్నెలలో నాకు లభిస్తున్న అందాన్ని, హాయిని క్షణం కూడా పోగొట్టుకోవాలని లేదు.

*   *   *

ఇంటికి తిరిగి వస్తూ శకుంతల మాటలే మననం చేసుకోసాగాను

"ఇట్లా తృప్తిగా లేదు శంకరం ప్రతి క్షణం నీతో కలిసి వుండాలనే వుంది' అంది.

"ఎలా సాధ్యం?" అన్నాడు తను

"మనసుంటూ ఉంటే మార్గం ఉండక పోదు"

"నాకు మనసులేకనే నీకోసం పరిగెత్తు కుంటూ వస్తున్నాననుకుంటున్నావా!"

"నా కోసం, కొన్ని క్షణాలు దొరికే ఆనందంకోసం నువు రావటం కాదు నే

ఆలోచనల్లో పడి యింటిముందు కొచ్చినట్లు గుర్తించనేలేదు తను.

తమ యింటి వరండాలో క్రీనీడలో కూర్చునివున్న ఆకారం చప్పనలేచి నిలబడ్డట్టు అయేసరికి వులిక్కిపడ్డాడు.

"రాజ్యం."

"నేనే. ఇంత పొద్దుపోయిందేం." లోపలికి దారితీసింది.

"చలిలో ఎందుకు కూర్చున్నావ్?"

"మీరిప్పటి దాకా రాకపోతే ఏదో బెంగగా అనిపించి...."

గిల్టీగా ఫీలయ్యాను.

కాళ్లు కడుక్కొని వంటింట్లోకొచ్చాను. కంచాలు సర్దుతోంది రాజ్యం.

"నీవింకా భోంచేయలేదూ?"

"మీతో కాకుండా, మీరు తినకుండా, నేనెప్పుడయినా భోంచేశానా!"

చప్పున తలెత్తి రాజ్యం కళ్ళలోకి చూశాను

గుండెల్లో మెదిలే ఆర్ద్రత ఆ కళ్లలో ప్రతిఫలిస్తున్నట్టుగా.. అది మెరుపా? తడి అయి వుండొచ్చునా!

"రాజ్యం! నీకసలే ఒంట్లో బాగులేదు. యింతసేపు భోంచేయకుండా ఎందుకుండటం? నేను మామూలుగా వచ్చేసే టైం వరకు చూసి తినేయమని ఎన్నిసార్లో చెప్పాను నీవిట్లా అపరాహ్ణం దాకా, అర్ధరా త్రిదాకా ఎదురు చూట్టం నీ ఆరోగ్యాన్ని మరింత పాడుచేస్తుంది. ఇప్పటిదాకా ఆకలితో అలాగే కాచుకు నుండి పోతానంటే అది నా కెంత బాధగా ఉంటుందో నీకు తెలీదు.. "భోజనం చేస్తూ అన్నాను.

"నాకన్నీ తెలుసు నేను ఆకలి గొని వుంటానని, ఎంత పొద్దు పోయినా సరే మీ కోసం ఎదురుచూస్తూ కాచుకునే వుంటానని మీ మనసుకు బాధకలుగుతుంది గనుక, సాధ్యమయినంత త్వరగా యిల్లు చేరడానికి, ప్రయత్నిస్తారు నిజంగా మీరన్నట్టే నేను వేళకింత తినేసి, పడుకోడం జరిగితే మీరేవేళ కయినా వస్తారా చెప్పండి." రాజ్యం నా ముఖంలోకి చూస్తూ అంది.

ఎంత బాగా అంచనా వేసింది!?

నీరసంగా కనబడుతున్న ఆ కళ్ళ వెనుక దీనత్వం... లోతుకు పోయిన చెంపలు... అనారోగ్యం, ఆమె దేహాన్నయితే శుష్కింపచేస్తోంది కానీ... ఆమె హృదయంలో తన మీదున్న అనురాగం...ప్రేమ... ఆప్యాయత...

నా అంతరాంతరాలలో చప్పున పొంగిన భావోద్రేకం... రెండు చేతులతో చుట్టేసి దగ్గరికి లాక్కున్నాను.

"అయ్యయ్యో! ఏమిటండీ యిది. ఆ ఎంగిలి చేత్తో... అయ్యో! నా బట్టలకు ఎంగిలి పూసేశారు ఈ అన్నం...మజ్జిగ..." మనసారా ఆ చెంపలమీద ఓ ముద్దు పెట్టేసి బయటకు వచ్చేశాను.

*   *   *

రాజ్యం నిద్రపోతోంది పక్కనే మంచం మీద.

తదేకంగా తననే చూస్తున్నాను. ఎలాంటి మనిషి ఎలా అయిపోయింది. పిల్లలు లేరనే

బెంగ బగ వ్రాంగ ఉన్నాంది. అర్థకమైన యిబ్బందులు...

నవ్వున కళ్ళముందు శకుంతల మూర్తి సాక్షాత్కరించినట్లయింది.

పూచిన పున్నాగలా విరిసినమందారంలా..

శకుంతల తలపుతో నా ఒళ్ళంతా పులకరిస్తుంది... లోలోపల ఏదో ఉద్వేగం.

శకుంతలతో నా పరిచయం... ఊహ దృశ్యంగా మారి...

మామూలుగా తల వంచుకుని పోతున్న వాడినల్లా ఆ మేడ ముందు కొచ్చేసరికి అనుకోకుండా తలెత్తి చూశాను ఎప్పటి దృశ్యమే!

మేడ బాల్కనీలో నిలబడి నా వేపే చూస్తోంది తను. చప్పున తల దించుకుని ముందు కడుగేశాను. అయినా నా వీపును అంటి ఆ చూపులు నన్ను తాకుతున్నాయని వెంబడిస్తున్నాయని అనిపించినట్లు ఏదో భావన, ఉత్కంఠ. స్కూలు గేటు లోపలికి తిరగబోతూ వెనక్కి తిరిగి చూసిన నాకు ఆవిడ చేయి గాలిలో వూగుతూ నాకు వీడ్కోలు చెబుతున్నట్లు అనుభూతి కలిగిందెందుకో!

నేను అనుభూతి చెందినట్లు ఆమె చేతిని గాలిలో విసరటం లేదుకానీ ప్రతిరోజు రంచమగా నేను స్కూలుకు వెళ్ళేటప్పుడు, వచ్చేటప్పుడు, అలా మేడమీద నిలబడి నేను మరుగుపడేదాకా చూస్తుండేది.

వివాహితుడ్ని, పరాయి యింటికేసి,పరస్త్రీకేసి అలా చూడకూడదని తెలిసిన వాడినే అయినా అక్కడి కొచ్చేసరికి నా కళ్ళు అప్రయత్నంగా బాల్కనీకేసి మరలేవి. నా కాళ్ళు నెమ్మదిగా కదిలేవి ఇది అలవాటుగా మారింది అప్పుడప్పుడు ఆవిడ నన్ను చూస్తున్నప్పుడు చిరునవ్వు నవ్వినట్లుగా అనిపించేది. కానీ, బదులుగా నవ్వటానికి ఏదో జంకు రాను రాను స్కూలుకు ఎప్పుడు టైం అవుతుందా అన్నట్లు చూసేవాడిని ఆత్రుత పట్టలేక ఒక్కోసారి ముందే బయలుదేరి వెళితే తను కనిపించేది కాదు ఆ నిరాశను భరించలేక పని వున్నట్లు మళ్ళీ యింటికి వచ్చి తిరిగి వెళ్ళేవాడిని.

ఆ రోజు క్లాసులో...

యింగ్లీష్ పాఠం మొదలెట్టాను. పది నిముషాలయినా కాలేదు.

'మీరేనా శంకరం మాష్టరంటే ...''

ఆశ్చర్యపోతూ ఆమెకేసి చూస్తున్న నేను తలాడించాను

''ఒక్కసారలా బయటికి వస్తారా'' వినయంగా అడుగుతోంది

పిల్లల్ని అల్లరి చేయకుండా నిశ్శబ్దంగా వుండమని సైగచేసి, క్లాసులోంచి బయటికి వచ్చాను. అంత దగ్గరగా ఆమెను చూస్తూంటే నాకు నిర్వచించలేని భావన.

''మీరోసారి మా యింటికి రావాలి. యిప్పుడే, అదే ఆ కనిపిస్తున్న మేడ.''

''తెలుసు కానీ.. '' నాకేదో అనుమానం, లీలగా భయం.

''ఎందుకో చెబుతాను, నాతో రాగలరా'' వెనక్కి తిరిగిందావిడ

''మీరు వెళ్ళండి, హెడ్మాష్టరుతో చెప్పి వస్తాను ''

పర్మిషన్ తీసుకుని రెండు నిమిషాల్లో బయట పడిన నేను, మరో రెండు నిమిషాల్లో ఆ మేడ మీద గదిలో వున్నాను.

''కాఫీ తెస్తాను. ఒక్కనిమిషం'' లోపలికి వెళ్ళింది.

దగ్గరగా చూస్తూంటే, ఎడిచి లోపలికి వెళుతూంటే నా గుండెలు లయతప్పినట్లు... ఎంత అందం, అంతకు మించిన హొయలు. రోడ్డులో నుండి బాల్కనీకేసి చూస్తున్నప్పటికన్నా, యిప్పుడింకా రెట్టింపవుతున్న కోరికేదో...

ఒక్కసారి దగ్గరగా చూడాలని, ఒక్కసారి మాట్లాడితే చాలని ఆశించిన యీ గుండె లోతుల్లో యింకా ఎన్నెన్ని కోరికలు దాగున్నాయో యిప్పుడే తెలుస్తోంది నాకు.

తండ్రి, అన్న, తమ్ముడు తప్ప, మరే మొగాడయినా ఆమె యెందు నిలబడి ఆమెను చూస్తూ చాలసేపు బుద్ధిమంతుడుగా వుండలేడని నాకు బాగా తెలిసిపోయింది.

కాఫీ తాగి, కప్పును పెట్టేసి,ఏమిటన్నట్లు చూశాను

లోపలికి దారి తీసింది అక్కడ మంచం మీద మురళి, నా స్టూడెంట్...

''మేష్టారూ! కొట్టకండి యింక కొట్టకండి '' పలవరిస్తున్నాడు ముట్టుకుని చూశాను, జ్వరం పేలిపోతోంది తప్పు చేసినట్లుగా ఆవిడకేసి చూశాను

''అందుకే మిమ్మల్ని తీసుకొచ్చాను. చూస్తేతప్ప మీరు విధించిన శిక్షకు పర్యవసానమేమిటో తెలీదు మీకు ''


''క్షమించండి యిలా జరుగుతుందనుకోలేదు కాని ఎన్నిరోజులుగా చెబుతున్నా, ఎంతగా నేర్పించినా పాఠం అప్పచెప్పకపోడంతో...అయినా, మాకుమాత్రం ఎంతకని సహనం వుంటుంది '' కొంచెం రోషంగా అన్నాను

''నిజమే. కాని అందరు తెలివైన వాళ్లే వుండరు కదా ? నయాన, భయాన చెప్పవలసిందే కాని ఆ భయం యింత దారుణంగా . ''


నేనేం మాట్లాడలేదు

''క్షమించండి మిమ్మల్ని నొప్పించాలని పించలేదు వాస్తవం గ్రహిస్తారని మీరు మా మురళికి ట్యూషన్ చెప్పగలరా ''

అలా జరిగిన పరిచయం క్రమంగా, మురళికి గంటసేపు చెప్పే ట్యూషన్‌తో ఆగి




గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు త్రిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది. —సం.

బ్రాంచి : రత్నాటాకీసువద్ద, తెనాలి. ఫోన్ : 551.



ప్రింటుచు :
శ్రీ దుర్గాక్లాత్ ఎంపోరియం, నూజివీడు.







పోకుండా, శకుంతలతో కాలక్షేపానికి, కబుర్లకు మరో గంట టైం వెచ్చించేదాకా వచ్చి బలపడింది.

నేను బ్రహ్మచారినేం కాదు. రాజ్యం నా జీవితంలో కొచ్చి ఎనిమిదేళ యింది.

శకుంతల భర్త, వ్యాపార మేమిటో తెలియదుగానీ, పెద్ద మేడ, బోలెడు నగలు, బీరువాల నిండా చీరలు, భార్య సుఖ సంతోషాలకే కొరత లేకుండా భోగభాగ్యాల మధ్య నిలబెట్టాడు

అదే జీవిత పరమార్థమయి వుంటే నా స్థితికి నేను శకుంతల నీడ కూడా తొక్క లేకపోయే వాడిని.

రాత్రి పదిగంటలకు బాగా తాగేసి, మత్తుగా వచ్చి పడిపోయే భర్తతో తనకు కావలసిందేమిటో ఏమని చెబుతుంది ? ఎలా చెబుతుంది?

చీరలు సింగారించుకుని, నగలు దిగేసుకుని గుడిలో అమ్మవారిలా పడివుండటానికి తను విగ్రహం కాదని, విరబూసిన యవ్వనం, బుసలుకొట్టే కోరికలు తనను వేధిస్తున్నాయని, వాటి సాఫల్యం కోసమే పెళ్ళంటూ చేస్తారని, యిలా ఏంచెప్పబోయినా ఆ మత్తు మనిషికి అర్థం కాదుట.

పగలంతా డబ్బుపిచ్చి, వ్యాపారం. రాత్రయితే మందుపిచ్చి. మత్తెక్కి పడిపోటం. ఈ రెండురకాల పిచ్చి పూర్తిగా ఎక్కనప్పుడు జన్మానికి శివరాత్రిలా మరోపిచ్చి అతని తలలో చోటు చేసుకోగలిగినపుడు, అలాంటి రాత్రి శకుంతల శరీరం... మనసు అప్పటికి చల్లబడినట్లు అనిపించినా మరుసటి రోజు నుండి ఆ అనుభూతి, సెగలు ఆమెనుమరింత కాలిస్తే...

సరిగ్గా యిట్లా జరిగిందని చెప్పలేనుగానీ శకుంతల తాపాన్ని చల్లబరిచానొకరోజున. స్వర్గంలో విహరించినట్టయింది ఆరోజు నాకు. మురళి సినిమాకు వెళ్లిన రోజది. శకుంతల భర్త ఏ రాత్రికోగానీ యిల్లు చేరని రోజు అది.

ఆ రోజంతా రాజ్యంతో మాట్లాడలేక పోయాను. అసలు ఆమె కళ్లలోకే చూడలేక పోయాను. అప్పుడే తెలిసింది నేను చేసిన పని చాల తప్పని.

తప్పని తెలిసినా కొన్ని మళ్ళీ మళ్లీ చేయాలనే బలహీనత. ఆ బలహీనతకు లొంగి పోయినపుడు, ఆ తప్పు అలవాటుగా మారి నప్పుడు, అది తప్పే కాదనేంత మొండి ధైర్యం.

ఆ తరువాత మురళి చాలా సినిమాలు చూశాడు

మొదట్లో మురళి శకుంతల కొడుకే అనుకున్నాను. భర్త యీవిడకి కాలక్షేపం కోసం చెల్లెలి కొడుకుని తెచ్చి పెట్టుకుని చదివిస్తున్నాట .

భార్యలకు సరైన కాలక్షేపం యివ్వలేని భర్తలంతా యిలాగే ఆలోచిస్తారు కాబోలు. మరి... నేను...

నాకేం... ఆర్థికంగా కాస్త యిబ్బందులున్నా రాజ్యాని కింకే విషయంలోనూ లోటు చేయలేదు నేను. తలి , తండ్రి, పెళ్ళీడు చెల్లెలు, చదువుకునే తమ్ముళ్లు యిలాంటి బాధ్యతలున్న బడిపంతులును.

ఈమధ్య పిల్లలు కలగలేదనే బెంగతో తనలా తయారయింది గానీ...

'అంతేనా?... ఆవిడకు కావలసిన సౌకర్యాలన్నీ అమరుస్తున్నానా?' నా అంతరాత్మ అప్పుడప్పుడు ప్రశ్నిస్తుంది.

లేదు. నా కంత శక్తి లేదు. నాకు యీ బాధ్యతలన్నీ వదిలించుకుని ఒక్కోసారి ఎక్కడైనా పారిపోదా మనిపిస్తుంది. అట్లాంటప్పుడు రాజ్యానికి, నేనేదో అందలం ఎక్కిస్తానను కుని నన్ను పెళ్లి చేసుకుని వచ్చిన రాజ్యానికి యీ బాధ్యతలన్నీ తలనొప్పి కలిగించడంలోనూ, దిగులుతో తను కృంగి పోడంలోనూ వింతేముంది.

నేను తనకు అందివ్వగల ప్రేమ, అనురాగాలలో మాత్రం ఏ లోటు లేకుండా చూసుకున్నాను. కాని యిప్పుడు..యిప్పుడు...

శకుంతల నా గుండెల్లో తిష్టవేసుకుంది. నా ఆలోచనల్లో నిండిపోయింది రాజ్యంతో మనస్ఫూర్తిగా కలవలేకున్నాను. అలా వుండగలిగినా నాలో తీరని అసంతృప్తి. ఎంత విచిత్రం ?

ఈ శకుంతల నా దృష్టిలోకి రాకముందు యీ రాజ్యంలో ఎన్ని అందాలు చూడగలిగాను. ఆమె పొందులో ఎంత సుఖం పొందగలిగాను?

ఇప్పుడు అందమంటే ఏమిటో శకుంతలను చూశాక, స్వర్గమంటే యింకెక్కడుంది?ఆమె పొందులో గాక అని తెలిశాక రాజ్యం ఒట్టి

రాజ్యంలా... యింట్లో వంటకి మాత్రమే పనికొచ్చే ఒక ఆడదానిలా...

నా వ్యూహాలకు నన్ను నేనే నిందించుకున్నా, రాజ్యానికి నేను ద్రోహం చేస్తున్నాననే భావన తన ముందు నన్ను దోషిగా మార్చినట్టయి...

రాజ్యంతో మనసు విప్పి మాట్లాడలేక, తన కళ్లలో కళ్లు పెట్టి చూడలేక...

"మీరేమిటో మారిపోయారు" అంది ఓ రోజు.

క్షణంసేపు బిత్తరపోయినా ఫక్కున నవ్వుతూ తెప్పరిల్లుకున్నాను

"అవును. పెళ్లయి ఎనిమిదేళ్లయింది. యింకా అప్పటి పెళ్లికొడుకులానే వుంటానేమిటి?"

"అది కాదు"

మరేమిటో నాకు తెలుసు. కాని బయట పడాలని లేదు. మాట మార్చాలని, అంతే...

"మీరు మునుపట్లాగా వుండటంలేదు... నాతో..."

'నాతో' అన్నమాట సరిగ్గా తన మనసులోని బాధను బయట పెట్టినట్టయింది

"వ్యామోహం అలాంటిదేం లేదు అయినా పెళ్లయిన కొత్తలో కొంగు వదలకుండా తిరిగినట్టు యిప్పుడు తిరగాలంటే అవుతుందా భామామణీ.."

సన్నివేశాన్ని హాస్యంగా మార్చాలని చూశానే గానీ నా మాటలు నాకే వెలితిగా, వెకిలిగా తోచాయి.

ఏం మాట్లాడకుండా వెనక్కి తిరిగి వెళ్లిపోయింది రాజ్యం.

తన గుండెల్లో తెలని బాధేదో మెరమెర లాడుతోందని నాకు తెలుస్తూనే వుంది. అయినా ఎదురుపడిన క్షణమాత్రాన నన్ను వుత్తేజపరిచే శకుంతల అందం ముందు, నన్ను నేను మరిచి పోయేంతగా అనుభూతి కలిగించే ఆమెతో అనుభవం ముందు రాజ్యం బాధ పెద్ద పరిగణించవలసిందిగా అనిపించలేదు. నేనసలు పట్టించుకోలేదు.

ఒక్క మాటలో చెప్పాలంటే శకుంతల నన్ను పిచ్చివాణ్ణి చేసింది. ఆమె పిచ్చిలో పడిపోయిన నేను రాజ్యాన్ని దూరం చేస్తూ వచ్చాను ఆమె భోజనం చేస్తోందో లేదో గమనించని స్థితికి వచ్చేశాను.

తను నాతోనే భోజనానికి కూర్చుంటుందన్న విషయం జ్ఞాపకం వున్నా ఆలస్యమయిపోతుందని, ఒక్కోసారి ప్రొద్దు గ్రుంకకనే వెళ్లిపోయి శకుంతల ముందు వాలేవాడు.

అలా తినకుండా వెళ్లి ఏ పదిగంటల రాత్రపుడో వచ్చినపుడు ఎదురు చూపులతో గుమ్మం ముందు కూర్చున్న రాజ్యాన్నిచూస్తే గుండె మూలల్లో కలుక్కుమన్నట్టయేది.

"శంకరం! ఇలా ఎన్నాళ్ళు? మన విషయం నలుగురికీ తెలిసిపోయింది. అందుకని నాకు బాధలేదు కానీ, నిన్ను అనుక్షణం నా కళ్ల ముందుంచుకోవాలనే నా తాపత్రయం" అంది శకుంతల

నలుగురూ ఏమయినా అనుకోనీ, నన్ను మాత్రం వదలలేననే శకుంతల ముందు ఎంతో గొప్పగా ఫీలయ్యేవాడిని.

నలుగురూ అనుకోడం నాకూ తెలుస్తోంది.

## గావుకేకలు!

కిరాతకుని కరాళ శరం
క్రౌంచపక్షి కంఠంలోకి
కసుక్కున దిగబడినప్పుడు
ఆవిర్భవించిన విషాదమే...
అయింది కవితా తరువుకు బీజం—
కర్కోటకుల దౌర్జన్యాలు
కటికపేదల కంఠాలకు
ఉరులై బిగిసినప్పుడు
ఉవ్వెత్తుగా లేచే గావుకేకలే...
ఉద్రిక్త విప్లవాగ్ని కావడం నిజం—

— వీరపల్లె వీణావాణి

నా తోటి టీచర్లు... నా స్నేహితులు... నన్ను ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ కూడా పొగుడుతూ, హాస్యమాడుతూ, అసూయ పడుతూ ఎన్నో విధాలుగా నా ముందు బయట పడ్డారు.

రాజ్యానికి తెలుసో లేదో గాని నన్ను ఒక్క మాటయినా అడగలేదు.

తెలిసినట్టుగానే వుంది దిగులు పడుతున్నట్టు కనబడుతోంది. కాని 'ఎందుకలా వున్నావని' అడగటానికి మాత్రం భయం నాకు.

తన తాగుబోతు మొగుడికి తెలియదనీ, తెలిసినా తను లెక్కచేయననీ, తేల్చి చెప్పేసింది శకుంతల.

ట్యూషన్ ఫీజు పేరుతో అడపా తడపా డబ్బు సర్దుతూ, నాకు ఆర్థికపరంగా అప్పుడప్పుడూ కలిగే మనస్తాపాన్ని తీర్చేది.

ఇలా ఎంతోకాలం జరగదని అనిపిస్తున్నా, ఎంత కాలం జరుగుతుంది? అనే ప్రశ్న వేధిస్తున్నా, కాలంతో పాటు మేమూ ముందుకే వెడుతున్నాం.

సరిగ్గా యిలాంటి సమయంలో ఓనాటి మసక వెన్నెల రాత్రిలో నా గాఢ పరిష్వంగంలో బందీ అయి వున్న శకుంతల నన్ను వులిక్కిపడేలా చేసింది

"యిలా చాటుమాటుగా కలుసుకోటం తృప్తి కలగించటంలేదు శంకరం" అంది.

"ఊఁ అయితే..."

ఆ మధుర క్షణాల్ని మాటలతో వ్యర్థపరచటం యిష్టంలేక తనని మాట్లాడనీయలేదు గానీ, ఆ తరువాత శకుంతలన్న మాట నాలో అలజడి రేపింది.

"మనిద్దరం ఎక్కడైనా వెళ్ళిపోదాం"

ఎంత ధైర్యంగా అంది శకుంతల! ఏమీ మాట్లాడలేక పోయాను.

"అవును శంకరం, పగలంతా నీకు స్కూలు. రాత్రి ఏ రెండు, మూడు గంటల సేపో నాతో వుంటావు. నీవు వెళ్ళిపోయాక మిగిలిపోయిన ఆ రాత్రంతా, మరుసటి పగలంతా ఒంటరిగా, నీ గురించిన ఆలోచనలతో, నీ కోసం ఎదురుచూస్తూ, ఎన్నాళ్ళని యిలా! నీకు దూరంగా వుండాలంటే యిక నావల్ల కానిపని. ఈ జంకు, భయం, ఆంక్షలు, అనుమానాలు యివేవీ లేని చోటుకి వెళ్ళిపోదాం పద."

"ఇది కథ, సినిమా కాదు శకూ! జీవితం. అడవిలో పువ్వులు అందుకోవాలంటే ఎన్ని ముళ్ళు తొలగించుకోవాలో, ఎన్ని రాళ్ళు కాళ్ళకు అడ్డుపడతాయో ..."

"నీకు గుచ్చుకునే ముళ్ళ, నీ కాళ్ళకు కొట్టుకునే రాళ్ళు నేను ఏరేస్తాను శంకరం. నేను బాగా ఆలోచించే యీ నిర్ణయానికొచ్చాను. నీవు 'ఊఁ' అను"

"తొందరపడకు శకుంతలా, నాకూ సంసారం వుంది, భార్య వుంది, నామీద ఆధారపడి బ్రతుకుతున్న తల్లిదండ్రులు, చెల్లెళ్లు, చదువు సాగించే తమ్ముళ్లు. యిందరున్నారు. వీళ్ళనిలా నట్టేట్లో వదిలేసి..."

# యాకాన్



పేలుచుండ్రు నివారిణి.

అన్నిషాపులలోదొరకును

మూన్‌ఫార్మా విజయవాడ-2 VTS



## స్వయం ఉపాధి

ఫోటోగ్రఫీ మరియు స్క్రీన్ ప్రింటింగు పనులను పోస్టుద్వారా నేర్చుకొని సులభముగా పనిచేసి సంపాదించవచ్చును. అన్ని రహస్యములు ఇంగ్లీషు, హిందీ మరియు తమిళ భాషలలో నేర్పబడును. ప్రాస్పెక్టసు కొరకు వ్రాయండి.

KALAIMATHI NILAYAM
Nanjai Thalaiyur 639204
TAMILNADU.



తెల్లని మెరిసే పళ్ళకు, గట్టి చిగుళ్ళకు




# జెమిని పళ్ళపొడి వాడండి

తయారీదారులు: ఫోన్: 877
జెమిని కెమికల్ ప్రొడక్ట్సు
మచిలీపట్నం-521001

ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్స్
జెమిని ఏజన్సీస్, ఫోన్: 209
రాబర్ట్సనుపేట, మచిలీపట్నం.

స్వదేశీ కావలెను



1971 నుండి కోరుకొండ సైనిక స్కూలు మరియు గురుకుల విద్యాలయముల ప్రవేశ పరీక్షల విజయపరంపరగల ఏకైక విద్యాసంస్థ.

# నేతాజీ ట్యుటోరియల్ కాలేజి

కొరిటెపాడు రోడ్డు (హరిహరమహల్ వద్ద), గుంటూరు-7

తాడికొండ, సర్వేల్లి, కొడిగినహల్లి (వికారాబాద్ బాలికలకు) పోటీ పరీక్షలకు ఓరల్ మరియు పోస్టల్ ట్యూషన్ కలదు.

సెప్టెంబర్‌లో 10 వ తరగతి, మెట్రిక్ పరీక్షలు వ్రాసిన విద్యార్థులకు ఇంగ్లీషు, గ్రూపు ప్రమాణాభివృద్ధికి క్లాసులు ప్రారంభం!

డైరెక్టు BA కు ఓరల్ మరియు పోస్టల్ ట్యూషన్ కలదు.

బాలబాలికలకు వేరువేరు హాస్టలు వసతి.

ప్రిన్సిపాల్
పి. శివయ్య బి. ఏ.

ఫోన్: 21702

SHANKAR ADS


## అనుబంధాలూ — అంతఃకరణలు

"నీ మండి వాళ్ళకు అందుతున్న సహాయమేమిటి? డబ్బేగా! ఎంత డబ్బు యివ్వగలిగితే వాళ్ల బాధ్యతలు నీకు తప్పుతాయో చెప్ప నేనిస్తాను. నాకేమాత్రం సుఖం ప్రసాదించని యీ డబ్బును మీ వాళ్ళకు యిచ్చేసి, నీవు నాతో వచ్చేయి శంకరం. జైలు లాంటి ఈ కాపురం నాకొద్దు, హాయిగా, స్వేచ్ఛగా వెళ్ళిపోయి ప్రేమ పక్షుల్లా బతుకుదాం.'

శకుంతల మాటల్లో ఆవేశం, వెళ్ళిపోవాలన్న తొందర, వెళ్ళాక తమకు కలిగే ఆనందం వూహించుకుంటూంటే కలిగే తన్మయత్వం, అలా పోలేకపోతే తనకు కలిగే వేదన యివన్నీ నాకు అర్థమయ్యాయి కాని, వెంటనే 'సరే'ననలేదని నామీద అసహనం శకుంతలకి క్షణంలో వచ్చేసింది.

"మాట్లాడవేం ? నేనంటే మోహం మొత్తిందా? దేబిరించి అడుగుతున్నానని చులకనగా వుందా."

"లేనిపోనివి వూహించుకొని నీవు బాధపడి నన్ను బాధపెట్టకు శకుంతలా! క్షణాలమీద నిర్ణయం తీసుకోవాల్సిన అవసరమేమిటి? ఆలోచిద్దాం."

"ఇందులో ఆలోచించి నిర్ణయం తీసుకోడానికేముంది శంకరం? నాకు నీవు కావాలి. మీ వాళ్ళకి నీ డబ్బు కావాలి. అది నేనిచ్చి నిన్ను తీసుకుంటాను."

"కొనుక్కుంటావా?" నవ్వుతూ అడిగాడు.

"కాదు. నా సర్వస్వం ధారపోసి నిన్ను శాశ్వతంగా నాతోనే వుంచేసుకుంటాను."

"శకుంతలా! ఆవేశపడుతున్నావేమో!"

"కాదు. ఆవేదన చెందుతున్నాను. యీ ఆవేదననుండి విముక్తి పొంది, యీ బంధనాలను తెంచుకుని నీతో కలిసి దూరంగా వెళ్ళిపోవాలని ఆత్రుతపడుతున్నాను శంకరం."

"నేనే కాకుండా యీ స్థానంలో యింకెవరున్నా యిలాగే అడిగేదానివా?"

దెబ్బ తిన్నట్టు చూసినా, సర్దుకుంది.

(ఇంకా వుంది)


Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3
Editor : S. Radhakrishna.

## జలుబు వల్ల ఓ మంచి రోజును పాడవనివ్వకండి



### జలుబును పోగొట్టుకోవచ్చు


ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, తలభారం, గొంతు నొప్పి, గుండెలో కఫం చేరడం లాంటివన్నీ మీ మంచి రోజుల్ని పాడు చేస్తాయి. అయితే, ఈ లక్షణాలుగల జలుబునుంచి <u>ఉపశమనానికి</u> ఓ మార్గం <u>ఉంది</u>.

### జలుబు మందుతో వాటిని ఎదుర్కోండి

ఏ ఇతర జబ్బుకో చికిత్స చేసినట్టు జలుబుకి చికిత్సచేస్తే చాలదు. జలుబు లక్షణాలను లోనైన అన్ని చోట్లా ఒకే మారుగా పనిచేసే ప్రత్యేకమైన మందే వాడండి.

### కోల్డరిన్ కేవలం జలుబు కోసమే

మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అన్ని జలుబు లక్షణాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది కోల్డరిన్. దీనిలోని ప్రత్యేకమైన ఔషధ పదార్థాలు జలుబు లక్షణాలుగల అన్నిచోట్లా కలిసికట్టుగా పనిచేస్తాయి. పైగా మీ శరీరంలో నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి దీనిలో ఉంది. మీకు జలుబు చేస్తే, దానికి ప్రత్యేకమైన జలుబు మందే వేసుకోవడం ఉత్తమం.



**కోల్డరిన్**

జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది

CASBC-64-232 TL


(గత సంచిక తరువాయి)

"అదేం పిచ్చి ప్రశ్న. 'నేను కాకుండా ఈ మేడలో యింకెవరుండినా నీ విలాగే చేసేవాడివా!' అంటే ఏం జవాబుచెబుతావు? పరిస్థితులు యిలాగే వస్తే యీ శంకుతల కాకుండా మరో వినీల, కుంతల ఎవరుండినా నీవు యిట్లాగే వచ్చేవాడివి. అలాగే నీవు కాకుండా మరింకే వ్యక్తి అయినా నన్ను ఆకర్షించి, నాచే ఆకర్షింపబడి, యింత సాన్నిహిత్యంగా రావటం తటస్థిస్తే, అతన్నయినా యిలాగే అడిగివుండేదాన్నేమో!..."

మనసు మారుమూలల్లో ఎక్కడో చివుక్కుమన్నట్టు అనిపించినా, శకుంతల చెప్పింది వాస్తవమే అనిపించింది.

ఇక్కడ ప్రాధాన్యం వ్యక్తికికాదు. పరిస్థితుల మూలంగా ఒకదానికొకటి దగ్గరగా వచ్చి కలిసిపోయే మనసులదే మరి. అట్లాంటి మనసులున్న ఏ వ్యక్తులయినా యిట్లాంటి పరిస్థితులలో యిలాగే చేయవచ్చు.

"ఏమిటి ఆలోచిస్తున్నావు? నేనన్నది తప్పుగా వుందా." భుజంమీద తల ఆనిస్తూ అంది.

"లేదు. నీవన్నది రైటే." మనస్ఫూర్తిగానే అన్నాను.

"శంకరం. నాలోవున్న బాధ, అందు మూలంగా నేను తీసకున్న నిర్ణయంచెప్పాను. నీవు కాదననే నా ధైర్యం."

"కానీ... చూద్దాం..."

అక్కడనుండి వచ్చేసినప్పటినుండి నా మనస్సులో ఈ సమస్య వేధిస్తూనే వుంది ఏపని చేస్తున్నా... ఎక్కడ కూర్చున్నా... నా తలలో ఆలోచనలు ఒక కొలిక్కి రావటంలేదు. సముద్రంలో అలల్లాగా అల్లకల్లోలంగా వెలరేగుతున్నాయి. ఒడ్డును అందుకోలేక ఓడిపోయి వెను తిరిగి పోయినట్లు. ఒక తీరుకు రాక మళ్ళీ మళ్ళీ కలసిపోతున్నాయి గజిబిజిగా.

బాధ్యతల బరువుతో కుంగిపోతూ నిస్సారంగా గడిపే యీ బతుకులో శకుంతల నాకు ఒక వరం. ఆమె సమక్షంలో యివన్నీ ఎలా మరుపుకు వస్తాయో అనూహ్యం. ఈ బాధ్యతల నుండి నన్ను విముక్తుణ్ని చేస్తానంది. ఆ బరువును నామీద నుండి తొలగించి, అందుకయ్యేఖర్చు తను భరించి... బ్రతుకంతా తన సాన్నిధ్యంలోనే గడుపుకొనే వరం తనే తను యిస్తోంది. ఆలోచించి చెబుతానటం... మోకాలొడ్డటమే అవుతుంది.

# అనుబంధాలూ - అంతఃకరణాలు

తెనాలి సుశీలాదేవి



ఆమిచ్చే డబ్బుతో నా వాళ్ళందరి సమస్య తీరిపోతుంది. నన్ను కొనటం లేదు. కోరి వరించి తీసుకుపోతానంటోంది...

ఆ వేళంతా ఏ పనీ మనసు పెట్టి చేయలేకపోయాను. స్కూలుకు సెలవు పెట్టేశాను. యింట్లోనే వుండిపోయాను.

నా పరధ్యాన్నం, అస్తవ్యస్తపు పనులు గమనించినట్టే వుంది రాజ్యం.

ఒకటి రెండు మార్లు అడిగింది 'అదోలా వున్నారే'మని.

ఏమని చెప్పేది ? చెబితే ఏంచేస్తుంది ? ఏడుస్తుందా ? ఆ నీరసపు గుండె పగిలిపోతుందా...వూహించలేకపోయాను.

ఎటూ తేల్చుకోలేక ఆ మరుదినం కూడా సెలవుపడేసి శకుంతల ముందు వాలాను.

"ఏమిటి శంకరం, లంఖణాలు చేసినట్టు అలా వాడిపోయావేం" ఆప్యాయంగా నా చెంపలు, జుట్టు నిమిరింది

రాత్రంతా యీ ఆలోచనతోనే క్షణం కూడా నిద్రపోలేదని చెబితే తను నవ్వుతుంది. 'యింతగా ఆలోచించాలా' అని బహుశా కోపం కూడా రావచ్చు, తను వెనుకాడుతున్నందుకు.

రాత్రంతా నన్ను వేధించిన సమస్యలుగానీ, నిద్రలేక వడలినట్లున్న నా శరీరంలో అలసటగానీ నాకు కొన్ని క్షణాలపాటు గుర్తుగాలేదు. అలా రాకుండా చేయగలిగిన శక్తి శకుంతలకే వుంది.

ఆ తరువాత అడిగింది 'ఏంచేశావు ?'

జవాబు యివ్వలేకపోయాను.

'శంకరం ! భయపడుతున్నావా ?... సరే యిప్పుడే వస్తానుండు'' లోపలికి వెళ్ళింది తను.

కళ్ళుమూసుకుని అలసటగా దిండు నానుకుని పడుకున్నానలాగే.

"యిలాచూడు"

చప్పున కళ్ళు విప్పాను చూసిన మరుక్షణం చటుక్కున లేచి కూర్చున్నాను. నా కళ్లముందు నోట్లకట్టలు. వందలు, వేలు అంతడబ్బు నే నెప్పుడూ చూసినట్టు గుర్తులేదు.

"శంకరం, యిప్పుడు చెప్పు ? యిదంతా యీ క్షణంలో నీకు యిచ్చేస్తాను. నీ వాళ్ళకెవరెవరికి ఎంతెంత అవసరముందో దానికి మించి యిచ్చేయి. నీవు లేని లోటు వాళ్ళకు తెలియకూడదు. నాకున్నదంతా యిచ్చేస్తున్నాను. యిదిగో యిలా చూడు..." జిగేలుమన్నాయి నా కళ్ళు.

చిన్నపెట్టెనిండా బోలెడు నగలు. వంకీ, వడ్డాణం, కాసులపేరు, గాజులుతప్ప మిలిగినవన్నీ ఏం నగలో, వాటి పేర్లేమిటో కూడా నాకు తెలీదు. అయోమయంగా చూశాను.

"యీ నగలన్నీ మనతో తీసుకుపోదాం. ఎక్కడయినా సర్దుబాటు చేసుకొనేవరకూ యిబ్బంది పడకుండా వుపయోగపడతాయి."

ఆత్రుతగా అంటున్న శకుంతలకేసి ఆ డబ్బుకేసి, నగలకేసి చూస్తుంటే నా నోట్లో మాటే రాలేదు. తల వూపాను. ఆ మాత్రానికే ఆ ముఖంలో వెలుగు తెరలు...

'శంకరం, శంకరం' అంటూ నా తల, ముఖం ముద్దులతో నింపేసింది ఈ అందం కోసం, యీ ఆనందంకోసం, యీ అనుభవం కోసం ఏమయినా చేయొచ్చు ననిపించింది నాకా క్షణంలో.

ఇంటికి వచ్చేస్తున్నపుడు డబ్బున్న చిన్న సూట్‌కేస్ నా చేతుల్లో పెట్టింది శకుంతల. తన కళ్లలోకి ఒక్కసారి చూసి మరేం మాట్లాడకుండా బయలుదేరాను. ఆ క్షణాన శకుంతల హృదయం పురి విప్పిన మయూరిలా నాట్యంచేస్తుంటుందని నాకు తెలుసు.

ఆ రాత్రి రాజ్యాన్నికూడా వడ్డించుకోమని కలిసి భోజనం చేశాను. ఆ మాత్రానికే ఆ ముఖం కలకల లాడినట్లు కనిపించింది— నా భ్రమ కూడానేమో!

పక్కలేసే వరకు హుషారుగా తిరిగినట్టు తోచింది. రాజ్యం మంచంమీద పక్కగా వచ్చి

కూర్చోగానే నన్ను మాసి ఆశ్చర్యపోయిందో, ఆనందం పొందిందో సరిగ్గా చెప్పలేను. అకాల వర్షం అనుకుంటోందేమో మనసులో.

ఎండి బీటలువారిన ఆ హృదయానికి తొలకరి జల్లులా శాంతినిచ్చి వుంటానను కుంటాను. ఎందుకంటే ఆ ముఖంలో, కళ్లల్లో చైతన్యం, కళ... హృదయంలో ఆ రాగజలధి పొంగు తట్టుకోలేనట్టు నా మెడ చుట్టూ చేతులు వేసి మీదకు లాక్కుని కావలించుకుంది. ఆ వుద్రేకమో, మరి సంతోషమో, బాధో... ఆ కళ్లు తడిసి... మెరిసి... నా గుండెను కూడా తడుపు తున్నట్టు అయి...నా గుండె ద్రవిస్తోందా... చప్పున మనసు తెరమీద శకుంతల వత్యక్షమై పిలిచినట్టయింది.

"రాజ్యం ! నే నేమయినా అయిపోతే... నీవు..."

"ఎందుకా మాటలు..."

మాటలు చెవుల బడినంత మాత్రాన దుఃఖపుతెర... చిగురుటాకులా కంపనం మనిషిలో

"నీకు చాలా డబ్బు వస్తుందనుకో..."

"నే నెప్పుడయినా నాకు ఫలాన కావాలని అడిగానా? నాకు డబ్బెందుకు? ఏంచేసుకోను? మీ కళ్లముందు యిలా కరిగిపోనీండి నా జీవితం." గుండెల్లో తల దాచుకుంది.

డబ్బెందుకు... డబ్బెందుకు... అంటా రేమిటి వీళ్లు. డబ్బో డబ్బో అని అందరూ ఏడుస్తూంటే.

## అనుబంధాలూ — అంతఃకరణలు

ఈ డబ్బంతా తీసికెళ్లి యిప్పుడు తన వాళ్లకు యిచ్చేస్తే... ఓహో... వాళ్ల ముఖాల్లో సంతోషం... సంతృప్తి... వాళ్ల జీవితమంతా వెలుగురేఖ...అయితే విచిత్రంగా యిటు రాజ్యం... అటు శకుంతల... డబ్బు వదటు... మరి? నా కెందుకో నవ్వొచ్చింది.

రాజ్యం అలసటగా నిద్రపోతోంది. నిద్రలో కూడా... శుష్కించిపోయిన ఆ బుగ్గల్లో, మూసుకున్న ఆ లోతు కళ్లల్లో ఏదో తన్మయత్వం చెందుతున్నట్టుగా కనిపించింది.

లేచి వెళ్ళి డబ్బు సూట్‌కేస్ తెరిచాను. లెక్క పెడదా మనుకున్నాను. విసుగొచ్చింది. లేచి వెళ్ళి మంచం మీద పడుకున్నాను. నిద్ర రావటంలేదు. ఒక క్షణం రాజ్యం... మరో క్షణం శకుంతల సినిమాలో లాగ కనిపిస్తున్నారు

కట్టలు కట్టలు డబ్బు పట్టుకుని ఒళ్ళంతా నగలు దిగేసుకున్న శకుంతల, "యివన్నీ నీ కోసం వెచ్చించుతాను, నాతో వచ్చేయవూ!" బ్రతిమాలుతోంది.

"మీకు నేనేం ఇవ్వలేను నన్ను మీతో వుండనీయరూ" దీనంగా రాజ్యం.

నిజం. రాజ్యానికి ఏ సంపదా లేదు. సంపదల్లోకి భర్త కూడా లెక్కవచ్చేటట్టయితే నేనొక్కడినే ఏకైక సంపద తనకు. నిజానికి నన్ను చేసుకుని రాజ్యం సుఖపడిందెక్కడ ? ఆడది అభిలషించే సుఖాల్లో నగలూ, చీరలూ ప్రథమ స్థానం వహించేవే అయితే రాజ్యానికి పిసరంత సుఖం కూడా దక్కలేదని చెప్పాలి. అనువైన వీ రొక్కటి కొనలేక పోయాను. ఇక నగలు సరేసరి! ఎదుటివాళ్ల ఒంటిమీద, సినిమాల్లో నూ మాసి మురిసిపోవల సిందే. గంపెడు సంసారం ఈదుతున్న నాకు భార్యగావచ్చింది! నగలూ, చీరలూ అటుంచి వి శాంతికూడా కరువు చేసుకుని నా మనుష్యుల కోసం గొడ్డులా చాకిరిచేసి, ఆరోగ్యం కూడా పాడుచేసుకుంది నాకీవూరు ట్రాన్స్‌ఫరు యి వచ్చాక, యిక్కడ ఒంటికాపురం పెట్టటంతో కాస్త పుంజుకోగలిగింది. కాని, చిత్రంగా యిక్కడ శకుంతల అవతరించి నన్ను బలంగా ఆకట్టుకోటంతో కథ మలుపు తిరగబోతోంది.

తనకున్న ఒకేఒక్క ఆభరణమయిన నేను వెళ్ళిపోయాక రాజ్యం ఏం చేస్తుందో ? ... యిలా చేయవచ్చు'అని నాకు తోచిన రకంగా అనుకోబోతే పొందటంలేదు. 'పోతేపోనీగాడు. కొరత లేకుండా బోలెడు డబ్బు నయినా యిచ్చాడు' అనుకుంటుందా? మనసొప్పలేదు. మరి . మరి... రాజ్యం ఏమయిపోతుంది ?

ఏమయినా ఐపోతుందనుకోటానికి భయం వేసింది.

నన్ను చేసుకున్న నేరానికి ఏదైన ఐపోవ టమే రాజ్యనికి శిక్షా ?

మరి...శకుంతల...

ఆలోచనల తీవ్రతతో నా మస్తిష్కం వేడెక్కిపోయింది. ఏంచేసు లన్నా తోచటం లేదు. ఏం చేయకుండా వుండటానికి వీలు పడదు. ఏదోచేయాలి...ఏదోచేయాలి ... అదే ఏమిటి చేయడం...

నేను శకుంతలతో వెళ్ళిపోతే యీ రాజ్యం బలహీనపు గుండె తట్టుకుంటుందా ? ఆగిపోదు కదా !

పోతేపోతే...శకుంతల...నన్ను... పరాయి వాడినయిన నన్ను నమ్మి, తన సర్వస్వం ధారపోసి, తన కాపురం వదులుకుని రావడానికి సంసిద్ధంగా వున్న శకుంతల ఏం చేస్తుంది ? వూహించకుండా వుండలేకపోతున్నాను. వూహలను భరించనూ లేకున్నాను మనసుని తినేసే ఆలోచనల బారినుండి తప్పుకుని కాసేపు విశ్రమించాలని పిస్తోంది. కాని నాకు నిద్రపడుతుందా !? ✓

సముద్రంలోని సుడిగుండాలులా నా ఆలోచనలు అక్కడికక్కడే తిరుగుతూ బయట పడలేక నా మనసు అల్లకల్లోలమైపోయింది.




డిసెంబర్ వెలాఖరున హైదరాబాదులో శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్రభాషా నిలయంలో 'ప్రిసికవితా విప్లవం' అవిష్కరణ సభలో వేదికపై ప్రసంగిస్తున్నది శ్రీ త్రిపురాన రాఘవదాసు. ఇంకా శ్రీయుతులు అద్దేపల్లి, ఎల్లోరా, డా. దాశరథి, కొల్లూరి, పోతుకూచి సాంబశివరావులను చూడవచ్చును.

వ్యవధి తక్కువ. తెల్లారేసరికి నేను శకుంతల దగ్గరికి వస్తానని చెప్పాను.

తల ఒక్కసారి విదిలించాను కల్లోల పరుస్తున్న ఆలోచనలను ఒకమూలకు నెట్టాను. కొన్ని నిముషాల పాటు ప్రశాంతంగా ఆలోచించాను.

రాజ్యం...రాజ్యంతో నా పెళ్ళి.. రాజ్యంతో నా కాపురం ... ఎంత రాత్రయినా భోంచేయకుండా ఎదురుచూస్తూ వీధిలో చలిలో కూర్చునివుండే రాజ్యం ...




## అనుబంధాలూ – అంతఃకరణలు

"ఎంతడబ్బయినా సరే నాకున్నదంతా మీవాళ్ళకిచ్చేసిరా ! శంకరం నీవు వస్తావనే ఎదురు చూస్తుంటాను". అనే శకుంతల మాటలు... తనతో పరిచయం ... విలక్షణమయిన ఆ సౌందర్యం ... నా బాధలన్నిటిని కొన్ని క్షణాలసేపు మటుమాయం చేయగల ఆమె సాన్నిహిత్యం... నాతో సుఖజీవనంకోసం లక్షల డబ్బును, వెలకట్టలేని బంగారాన్ని తృణప్రాయంగా వదిలేయగల ఆమె అనురాగం, సాహసం చాలాసేపు దాదాపు అర్ధరాత్రి దాటాక కూడా నేను యీ సుడిగుండం లోంచి బయట పడలేక సతమత మయ్యాను.

తెల్లవారుఝామున, ఆ బ్రహ్మ ముహూర్తంలో నాకు 'జ్ఞానోదయమైంది' అనేంత గొప్ప పదం వాడలేనుగానీ, నాకు పరిష్కారం గోచరించింది. జ్ఞానమో, అజ్ఞానమో, హితమో, అహితమో, కష్టమో, సుఖమో, ఏదిన్యాయమో, ఏదన్యాయమో, మంచో, చెడో, లాభమో, నష్టమో బేరీజు వేయలేకపోయాను గానీ ... సముద్ర మథనం లాగా నా అంతరంగాన్ని మథించిన పిదప నాలో వుదయించిన యీ పరిష్కారం ఒకనికి అమృతాన్ని, మరొకరికి హాలాహలాన్ని యిస్తుందని తెలిసినా, ఈ రెండింటిని సమానంగా నేను నా గుండెల్లో భరించాలనే వాస్తవం కళ్ళకు కట్టినట్టు కనబడుతూనే వున్నా ఇదే సరైనదన్న నిర్ణయం నాకు కొంత శాంతిని ప్రసాదించింది. కాగితం, కలం తీసుకుని అప్పటికప్పుడు వుత్తరం వ్రాశాను.

"ప్రియమైన శకుంతలా !

ముందుగా నన్ను క్షమించమని కోరుతూ వుత్తరం మొదలుపెడుతున్నాను. నాకు బదులుగా వుత్తరం నీ ముందు కొచ్చేసరికే సగం కృంగిపోయివుంటావు. నాకు తెలుసు. మనిద్దరిమధ్య పరిచయం, ఏర్పడిన ఆకర్షణ, బిగిసిపోయిన బంధాలు, మైమరపించిన అనుభవాలు, మళ్ళీ మళ్ళీ యిందులో వ్రాసి వర్ణించటం నిన్ను మరింత బాధ పెట్టటమే అవుతుంది. మనిషిని, మనసును రంపపు కోతకు గురిపెట్టే మాటలు రెండుముక్కల్లో చెప్పినా, రెండు వాక్యాల్లో వ్రాసినా, వర్ణించి వర్ణించి గంటసేపు సాగదీసినా కలిగే బాధ మాత్రం ఒకటే.

రాత్రి నీ సమక్షం నుండి వచ్చేశాక నేను చాలా ఆలోచించాను– జీవన్మరణ సమస్యలాగ

నన్ను వేధించిన సమస్యకు, నేను తీసుకున్న నిర్ణయం అనాలోచితము కాదు. తొందరపడి నిర్ణయించుకున్నది కాదు. బాగా ఆలోచిస్తే నీవుకూడా ఒప్పుకుంటావు.

నీకు అందం వుంది. ఆకర్షణవుంది ... దేన్నయినా సాధించుకోగల ఐశ్వర్యం వుంది. అఫ్‌కోర్స్ ఆ ఐశ్వర్యం నాకోసం ధారపోస్తా నన్నావనుకో. కాని నీ విషయం, నీలో నామీద నున్న ప్రేమానురాగాలు, మరిచిపోయి, నీలోని స్వార్థం కొంచెం పక్కకు తొలగించి రాజ్యం గురించి ఆలోచించి చూడు.

రాజ్యానికి ఆలోచనల నిండా నా రూపం తప్ప, గుండెనిండా నామీద అనురాగం తప్ప మరేంలేని పేదరికం. నీవు నాకోసం ధారపోస్తున్న సంపద నన్ను నీకు దగ్గర చేయొచ్చు. కాని, ఆ సంపద తనకు ఆనందం కలిగించకపోగా, పైగా తను యిన్నాళ్ళుగా దాచుకున్న పెన్నిధిని దొంగిలించుకు పోయిందని తెలిస్తే, రాజ్యం గుండె పగిలి పోయి చచ్చిపోయినా ఆశ్చర్యపోనక్కరలేదు. తన గుండెల్లో దాచుకున్న యీ పెన్నిధిని అష్టయిశ్వర్యాలు యిస్తామన్నాసరే ధారపోయ లేని అమాయకురాలు.



ఏలూరులో నాట్యంచేసి అందరి ప్రశంసలు అందుకున్న కుమారి కె. సూర్యలత

ఒక నిజం చెప్పనా! రాజ్యానికి అందం లేదు. ఆకర్షణలేదు. సంపదలయినా లేవు. వుండివుంటే బహుశా నేను నీతో వచ్చేసే వాడినేమో! తన అందంతోనో, ఆకర్షణ తోనో, డబ్బుతోనో మరోజీవితం, మరోతోడు సంపాదించుకోగల నేర్పు వుండి వుండినా బాగుండేది. కాని నేను తప్ప మరే అండలేని అమాయకురాలు, నిస్సహాయురాలు, అబల– రాజ్యం. ఎక్కడోపుట్టి తన వారి నందరినీ వదులుకొని, సూత్ర బంధంతో తనకు తాను అర్పణ చేసుకుని నాకు భార్యగా నా యింటికి యిల్లాలుగా వచ్చి యీ ఏనిమిదేళ్ళుగా మాకు సేవలు చేసింది. ప్రతిఫలంగా నా నుండి ప్రేమ, అనురాగం తప్ప మరేం కోరని ఆడది ...

యింత బాధలోనూ రాజ్యం గురించి చెబుతూంటే నీకు కోపం వస్తూంది కదూ! కాని శకుంతలా! రాజ్యానికి లేనివి ఎన్నో నీకు న్నాయి. నీ అందం, సొగసు, నీలోని ఆకర్షణ ఎవరినయినా నీ పాదాక్రాంతుణ్ణి చేస్తాయి. కాకపోతే నేనే దొరకటం నీ దురదృష్టం. నీ సాహచర్యంలో నేను పిచ్చివాడినయిన మాట నిజమే. కాని... కాని... రాజ్యానికి నేను లేక పోతే బ్రతికే మార్గమే లేదు. దానికి తెలివి తేటలే కాదు, తన బ్రతుకు తాను బ్రతకగల ధైర్యం గానీ, మరో తోడు చూసుకోగల మనస్థయిర్యం గానీ, తన చూపుల వెంట అయస్కాంతంలా మరొకర్ని రప్పించుకోగల అందచందాలుగానీ ఏవీ లేవు. ఎలాజీవిస్తుంది చెప్పు? కావలసినంత డబ్బు కుమ్మరిస్తా నంటావు. ఆ డబ్బే మనిషికి, ఆనందాన్ని తృప్తిని, జీవించాలనే కోరికను కలిగిస్తుందని నీవు అనుకుంటే అది పొరపాటు కాదా? అదే పరమార్థమయితే నీవు దాన్ని తృణప్రాయంగా దెచ్చించి నా కోసం వచ్చేయగలవా ?

శకుంతలా! నా మాటలు నీకు కఠినంగానే తోస్తాయి. బాగా ఆలోచించి చూడు. నిన్ను నిరాశ పరచినందుకు నన్ను క్షమించు. క్షమించక పోయినా అది కూడా నా నేరానికి తగిన శిక్షే. నీకు అందం వుంది. నీలో గొప్ప ఆకర్షణ వుంది. నీవు కోరుకుంటే, కావాలను కుంటే ఎవరయినా నీ వెంటపడి వస్తారు. నామీద కలిగే ఈ కోపాన్ని మరచిపోయి నీ జీవితావసరాన్ని గమనించు. అయితే మరోసారి యిలాంటి పొరపాటు చేయకుండా, నా లాంటి బలహీనుడిని ఎన్నుకోకుండా నీ కోరిక తీర్చ గలవాడిని చేరదీయి. ఇది నీ గుణ శీలాలను ఎత్తి పొడుస్తూ అనే మాట మాత్రం కాదు. నేను నీతో రాలేక పోయినంత మాత్రాన నన్ను తక్కువగా అంచనా వేయకు. నా జీవితాంతం నీ స్మృతి నా గుండెల్లో వుంటుంది. నీకు కలిగించిన ఆశాభంగం ముల్లులా నన్ను పొడుస్తూనే వుంటుంది.

నేను తప్ప మరేమీ లేని రాజ్యాన్ని వదలి రాలేను శకుంతలా! ఆ అమాయకురాలిని నిస్సహాయరాలిని చేసి, భర్త వదిలేసిన ఆడ దానిగా, సంఘంలో దాన్ని వెర్రిదానిగా మార్చి నేను రాలేను...రాలేను. రాలేకపోతున్నందుకు నన్ను క్షమించు. అలా రాగలిగితే జీవితాంతం ఆ నేరం నన్ను దహిస్తుంది. నీ ఎడలమాత్రం ద్రోహం కాదా ? అంటావేమో. ద్రోహమే. కాదనను. నీవే ఆలోచించి చూడు ఏది న్యాయమో, ఏది ద్రోహమో! నీవు కావాలని కోరుకుంటే నీవు ఆశించింది పొందటానికి ఎన్నో మార్గాలున్నాయి. నేనే వుండాలనిలేదు. కాని నేను లేకపోయినప్పుడు రాజ్యానికి మరణం తప్ప మరో మార్గంలేదు శకుంతలా!

నీ ఆశలు వమ్ము చేసినందుకు యీ అభాగ్యుణ్ణి క్షమించు. నీ జీవిత నౌకకు మరో మంచి నావికుడు దొరకాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తాను.

ఇట్లు

శంకరం."

ఉదయమే మడిచిన ఆ వుత్తరం, డబ్బు పెట్టి తీసుకుని శకుంతలకు అందజేయాలని బయలుదేరాను. మురళికిస్తే ఆవిడకు చేర్చ గలడు. శకుంతలకు ఎదురుపడే సాహసం నాకు లేదు. రాజ్యంతో చెప్పి సామాన్లన్నీ సర్ది యిక్కడి నుంచి వెళ్ళిపోవాలి ఈరోజే! శలవు పెట్టి ట్రాన్స్‌ఫర్ చేయించుకోవాలి యిక్క డుంటే శకుంతల మరో శంకరాన్ని వెతుక్కుం దనే మాటగానీ, లేదా ఆత్మహత్య చేసుకుం దనిగానీ యీ రెండిట్లో ఏదీ నేను వినలేను. భరించలేను.... అందుకే... అందుకే...యీ వూరు వదిలేయాలి.

మురళి ఎప్పుడొస్తాడా అని స్కూలుగేటు లోనే కాచుకున్నాను.

(అయిపోయింది)